# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

సోమవారం 25 ఆగస్టు 2025 పేజీలు : 10




2

కవితను గౌరవాధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబోతున్నాము

## 21.1 కి.మీ. మారథాన్ పూర్తి చేసిన బీజేపీ నాయకులు రఘునాథ్ వెరబెల్లి




**మంచిర్యాల, 24, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

హైదరాబాద్ నెక్లెస్ రోడ్ నుంఛి గచ్చిబౌలి స్టేడియం వరకు ఆదివారం నిర్వహించిన 21.1 కి.మీ. మారథాన్ లో మంచిర్యాల జిల్లా బీజేపీ నాయకులు రఘునాథ్ వెరబెల్లి , తన కుమార్తె వెరబెల్లి అరుణిమ, మంచిర్యాల పట్టణం గౌతమి నగర్ కి చెందిన బుద్దినేని స్వరుణ్ తో కలిసి మారథాన్ పూర్తి చేసారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండటానికి వ్యాయమాన్ని తమ దిన చర్యలో భాగం చేసుకోవాలన్నారు. నేటి యువతకు స్ఫూర్తిగా నిలవడానికి ప్రతి ఏడాది రెండు సార్లు మారథాన్ పూర్తి చేస్తానని తెలిపారు.



## దేవాపూర్‌లో కాంగ్రెస్ ధూం ధాం

తలమడుగు మండలంలోని దేవాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దూం దాం చేశారు. పలువురు బిజెపి నా యకులు, కుల పెద్దలు, యువ కులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ లో చేరారు.వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి బోథ్ నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్, మాజీ ఎంపీ సోయం బాపురావు, ఆదిలా బాద్ జిల్లా డిసిసిబి చైర్మన్ అ డ్డి భోజరెడ్డి, తలమడుగు మా జీ జడ్పీటీసీ సభ్యుడు గోక గ ణేష్ రెడ్డి లు పార్టీ లోకి ఆహ్వా నించారు.



6 లో..

## వినాయక చవితి అప్డేట్

### ప్రభుత్వం కీలక నిర్ణయం

### గణేష్ మండపాలకు ఫ్రీ కరెంట్

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 24, (ప్రజా జ్యోతి)**

తెలంగాణలో గణేష్ మండపా ల నిర్వాహకులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే గణేష్ మండపాలకు, దస రా సందర్భంగా ఏర్పాటు చేసే దుర్గా మాత మండపాలకు ఉ చిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణ యించినట్లు ప్రభుత్వం ప్రక టించింది. మండపాలను తా త్కాలికంగా మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని, విద్యుత్, అగ్ని ప్రమాదాలు జరగకుండా భద్ర తా చర్యలు తీసుకోవాలని ని ర్వాహకులకు పోలీసులు ఇప్ప టికే స్పష్టం చేసిన సంగతి తెలి సిందే. మండపాల వద్ద ఇసుక సంచులు, నీటి డ్రమ్ములు ఏ ర్పాటు చేసుకోవాలని, పోలీ సులు సూచించారు. పీవోపీ విగ్రహాలు కాకుండా మట్టి విగ్ర హాలను పెట్టి పర్యావరణానికి పరిరక్షణకు కృషి చేయాలన్నా రు. నిమజ్జన చివరి రోజున ర ద్దీని తగ్గించేందుకు మూడు లే దా 5, 7 రోజున నిమజ్జనం చే సుకునే విధంగా ప్లాన్ చేసుకో వాలన్నారు. ఫిట్ నెస్ ఉన్న వా హనాలను మాత్రమే నిమజ్జ నానికిఉపయోగించాలన్నారు. ముందస్తు అనుమతులతో మాత్రమే సౌండ్ సిస్టమ్ ఏర్పా టు చేసుకోవాలని, డీజేలకు అనుమతి లేదన్నారు. మత పరమైన ప్రదేశాల వద్ద జెండా లు, పోస్టర్లు, బ్యానర్లు ఉంచ కూడదని, రద్దీగా ఉండే ప్రాం తాల్లో డ్రోన్ లు నిషేధమని స్ప ష్టం చేశారు. విరాళాలు స్వ చ్ఛందంగా మాత్రమే తీసుకో వాలన్నారు. అలాగే మండలా ల వద్ద మద్యం సేవించడం, జూదం వంటి ఇతర చట్ట విరు ద్ధ కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించా రు. 10వ రోజు నిమజ్జనంతో పాటు మిలాద్-ఉన్ - నబీ ఉం డడంతో శాంతిభద్రతలపై పోలీ సు సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టా లని ఆదేశించారు.

## ఘనంగా ఆదివాసి గిరిజన గ్రామాలలో పోలాల అమావాస్య బడగ పండుగ

2 లో..




# కవితను గౌరవాధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబోతున్నాము

## సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ , హెచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ రియాజ్అహ్మద్

### ఈ నెల 31 న శ్రీరాంపూర్ లో జరిగే హెచ్ఎంఎస్ ద్వైపాక్షిక 26వ రాష్ట్ర మహాసభలలో ఎన్నిక

**మంచిర్యాల, 24, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

కవితను హెచ్ఎంఎస్ గౌరవాధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకోనున్నట్లు హెచ్ఎంఎస్జనరల్ సెక్రటరీ రియాజ్అహ్మద్ ప్రకటించారు. దాంతో సింగరేణిలో కార్మిక సంఘాల్లో మార్పు లు ,సంచల నాలు కలుగాబోతున్నాయి . హెచ్ఎంఎస్ గౌరవాధ్యక్షురాలిగా ఎంఎల్సి కవిత ఏకగ్రీవంగా ఎన్నిక కాబోతున్నది. సింగరేణి మైనర్స్ అండ్ ఇంజ నీరింగ్ వర్కర్స్ యూనియన్ హెచ్ఎంఎస్ ద్వైపాక్షిక 26వ రాష్ట్ర మహాసభలను ఈనెల 30 31 తేదీల్లో మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని నస్పూర్ కాలనీలో గల సింగరేణి గోదావరి ఫంక్షన్ హాల్ లో నిర్వహించడానికి హెచ్ఎంఎస్ యూనియన్ సింగరేణి వ్యాప్తంగా ప్రచారాన్ని ప్రారంభించింది సింగరేణి వ్యాప్తంగా ఉన్న కార్మికులంతా ఈ రాష్ట్ర మహాసభలకు హాజరై జయప్రదం చేయవలసిందిగా హెచ్ఎంఎస్ నాయకులు కోరుతున్నారు. ఈ మహా సభల్లో తీర్మానం ప్రవేశ బెట్టి కవితను గౌరవాధ్యక్షురాలిగా 31న ఏకగ్రీవంగా ఎన్నుకోనున్నట్లు సంఘం నేతలు తెలిపారు .జాగృతి , హెచ్ఎంఎస్ లు కలసి సంయుక్తంగా సింగరేణి లో ముందుకు సాగడానికి మార్గం సుగమం అయిందని చెప్పవచ్చు .ఈ అంశం సింగరేణి కార్మిక సంఘాల విషయంలో మరో కీలక పరిణామం చోటుచేసుకున్నది. ఇటీవల టీబీజీకేఎస్ (తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం) గౌరవాధ్యక్షురాలిగా కవితను తప్పించి మాజీ మంత్రి , బిఆరేస్ నేత కొప్పుల ఈశ్వర్ను నియమించిన సంగతి తెలిసిందే. దాంతో కవిత పట్టుదలగా పాచికలు కదుపుతున్నది . బిఆరేస్ పార్టీలో కావచ్చు, అందబంధ సంఘం టిబిజికేఎస్ కార్మిక సంఘాలో కావచ్చు తనకు జరిగిన , జరుగుతన్న అవమానకర పరిణామాలకు చెక్ పెట్టి , తాను ఏంటో చుపెట్టుకోవడానికి ఎత్తుగడలు ఎత్తుకు పై ఎత్తు వేస్తూ హెచ్ఎంఎస్ గౌరవాధ్యక్షురాలిగా పదవిని చేపట్టబోతున్నారు .తాజాగా కవితను హిందూస్తాన్ మజ్దూర్ సభ (హెచ్ఎంఎస్) గౌరవాధ్యక్షురాలిగా ఎన్నుకో నున్నారు. ఈ నెల 31న మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్లో జనరల్ బాడీ సమావేశాన్ని ఏర్పాటు చేసి కవితను గౌరవాధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకోనున్నట్లు హెచ్ఎంఎస్జనరల్ సెక్రటరీ రియాజ్అహ్మద్ ప్రకటించారు. టీబీజీకేఎస్ గౌరవాధ్య క్షురాలిగా సింగరేణి కార్మికుల కోసం ఆమె అందించిన సేవలను పరిగణనలోకి తీసుకుని ఏకగ్రీవం గా ఎన్నుకోవాలని నిర్ణయం తీసుకున్నట్టు సంఘం ప్రతినిధులు వెల్లడించారు. ఇటీవల హైదరాబాద్లోని కవిత నివాసంలో సింగరేణి జాగృతి, హెచ్ఎంఎస్ నాయకు లు భేటీ అయ్యాక అప్పటి నుంచి చక చక నిర్ణయాలు తీసుకుంటూ ఫైనల్ టచ్ లోకి వచ్చారు . ఇప్పటికే సింగరేణిలో సిపిఐ పార్టీ అంబంధ కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ,ఏఐటియుసి గుర్తింపు సంఘంగా ఉన్నది . ప్రాతినిధ్య సంఘంగా కాంగ్రెస్ పార్టీ అనుబంధ యూనియన్ సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్,ఐఎన్టీయూసీ ఉన్నది. మరి ఇందులో చేరడం , పదవి తీసుకోవడం వల్ల కవిత కు , అలాగే హెచ్ఎంఎస్ సంఘానికి కార్మికుల నుంచి ఎలాంటి రెస్పాన్స్ వస్తుందో చూడాలిమరి.




# ఘనంగా ఆదివాసి గిరిజన గ్రామాలలో పొలాల అమావాస్య బడగ పండుగ

**కాసిపేట ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)**

మండల కేంద్రంలోని ఆదివాసి గిరిజన గ్రామాలలో పొలాల అమావాస్య (పొర) పండుగను వారి సాంప్రదాయల ప్రకారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు ఆదివాసులు రెండు రోజుల పాటు ఈ పండుగను జరుపుకోగా మండలంలోని కొన్ని గ్రామాలలో శుక్ర శని రెండు రోజులు జరుపుకోగా మరికొన్ని గ్రామాలలో శని ఆదివారం జరుపుకున్నారు ఎంతో ప్రతిష్టంగా ఆదివాసీలు పొలాల అమావాస్య పండుగను జరుపుకున్నారు ఆదివారం బడగ పండుగను ఘనంగా నిర్వహించారు. ఎద్దులను శుభ్రంగా కడిగి, పసుపురాసి అందంగా అలంకరించి, హనుమాన్ ఆలయం చుట్టు ప్రదక్షణ



చేసి పూజలు చేశారు. పొలాల అమావాస్య రోజు భగవంతుడే సాక్ష్యాత్తు ఎద్దులను చూడటానికి వస్తాడని వారి నమ్మకం. అదే రోజు ప్రతి ఇంట్లో అమ్మవారికి ప్రత్యేక పిండి వంటలు, గారెలు చేసి మూట కట్టి పక్కన పెట్టి గ్రామస్తులందరూ ఇంట్లో మూట కట్టి ఉన్న నైవేద్యాన్ని, వెదురుతో తయారు చేసిన కట్టెను ఊరి బయటనున్న అమ్మవారి ప్రదేశానికి తీసుకువెళ్తూ జాగేయ్ మాతరి , జగేయ్ అనే నినాదాలు చేస్తారు. వర్షాకాలంలో ప్రబలే జ్వరాలు, వాంతులు, విరోచనాలు వంటి రోగాల నుండి విముక్తిపొందాలని, గ్రామంలో ఉన్న జబ్బులు, దోమలు పారిపోవాలని పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ తెల్లవారుజామున బడగా సందర్భంగా ఊరి పొలిమర దగ్గర ఉన్న అమ్మవారికి నైవేద్యం సమర్పించి సహాపంక్తి భోజనం చేశారు. అనంతరం అక్కడున్న వనమూలికలను సేకరించి ఇంటికి తీసుకువెళ్లారు తాటిగూడ గ్రామంలో గ్రామ పటేల్ మడావి శేఖర్ గ్రామ దేవారి మడావి వెంకటేశ్, వెలాది అర్జు, మడావి గోపాల్, మడావి రాజేష్,సిడాం . శ్రీనివాస్ పాల్గొనగా రేగులగూడ గ్రామంలో గ్రామ పటేల్ కుర్సేంగా సోనే రావు, గ్రామస్తులు కె గణపతి, వినోద్, ప్రవీణ్, గోవింద రాజు, శ్రీకాంత్, యువకులు వంశీ క్రిష్ణ, రాజు, రాము పాల్గొన్నారు.



# రోడ్డుపై గుంతలు పూడ్చిన యువకులు

**మందమర్రి, ఆగస్టు 24( ప్రజాజ్యోతి):**

మందమర్రి పట్టణంలోని కోల్ బెల్ట్ రోడ్డు పై ఏర్పడిన గుంతలను ఆదివారం ప్రజాసేవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో యువకులు పూడ్చురూ. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శిలు మాట్లాడుతూ పట్టణంలోని రోడ్డుపై ఏర్పడిన గుంతల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. గుంతల కారణంగా వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని వివిధ సందర్భాలను గుర్తు చేశారు. తమ సంస్థ అధ్వర్యంలో యువకులంతా కలిసి గుంతలను పూడ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కవి రాజ్, జావిద్ పాషా, సుందర్, చందు, దిలీప్, సంజయ్, సాయి, తేజ, రాజు పాల్గొన్నారు.



# ఘనంగా పొలాల అమావాస్య పండగ



**తాండూరు. 24( ప్రజా జ్యోతి)**

తాండూరు మండల పరి ధిలోని అన్ని గ్రామాల్లో అమావాస్య పండగను రైతులు, ప్రజలు ఘనంగా నిర్వహించుకు న్నారు. తాండూరు గ్రామంలో అంగరంగ వైభవంగా పొలాల అమావాస్య పండుగ నిర్వహించారు ఇందులో భాగంగా మాల సంఘం నాయకుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు అచలాపూర్ కొమ్ముగూడెం ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా ఘనంగా పొలాల అమాస పండుగ జరుపుకున్నారు ఆరుగాలం తమతో పాటు శ్రమించి వ్యవసాయంలో తోడుగా నిలిచిన ఎద్దులను అందంగా అలంకరించి వాటికి ఇష్టమైన దాణా, నైవేద్యం, ప్రసాదాలను అందిం చారు. సాయంత్రం రైతులంతా బసవన్నలతో గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించారు.

# జయ ప్రకాష్ సేవలు ఆదర్శప్రాయం - జీఎం దేవేందర్..

**మందమర్రి, ఆగస్టు 24(ప్రజాజ్యోతి):**

మందమర్రి మేకల జయ ప్రకాష్ సేవలు సింగరేణి చరిత్రలో నిలిచిపోతాయి అని మానవత్వం ఉన్న గొప్ప మనిషి జయ ప్రకాష్ అని జీఎం దేవేందర్ అన్నారు. ఏరియాలోని సివిల్ డిపార్ట్మెంట్ సీనియర్ ఇంజినీర్ మేకల జయ ప్రకాష్ మరో వారం రోజుల్లో పదవి విరమణ పొందనున్న నేపథ్యంలో



కేకే 2 బంగ్లాస్ ఏరియాలో ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం దేవేందర్ మాట్లాడుతూ నలుబై సంవత్సరాలుగా సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న జయ ప్రకాష్ కార్మికులు కార్మిక ప్రాంత ప్రజలు మనసులో ముద్ర వేసుకున్నారని అన్నారు. పనుల్లో ప్రత్యేక దృష్టి పెట్టీ తనకు ఉన్న అనుభవం నైపుణ్యంతో సింగరేణి సంస్థ చేపట్టిన దసరా, బతకమ్మ లాంటి ఉత్సవాలలో తీరిక లేకుండా పని చేసే వారని అన్నారు. అందరిని ఆప్యాయంగా పలకరించి స్నేహపూర్వకంగా కింది స్థాయి సిబ్బందికి సలహాలు సూచనలు చేసే ప్రకాశ్ ఉద్యోగ విరమణ పొందటం బాధగా ఉందని అన్నారు. జయ ప్రకాష్ దంపతులు కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని మనసారా కోరుకున్నారు. కాంట్రాక్ట్ కార్మికుల నుండి అధికారులు వరకు అత్యంత సామాన్యులు నుండి మొదలు ప్రముకులు వరకు అందరూ జయ ప్రకాష్ దంపతుల సేవలను కొనియాడారు.

# చోరికి పాల్పడిన మహిళ అరెస్టు

బెల్లంపల్లి ఆగస్టు 24(ప్రజాజ్యోతి)

తాళం వేసిన ఇంట్లో చోరికి పాల్పడిన మహిళను అరెస్టు చేసినట్లు రూరల్ %జ×% హనూక్ తెలిపారు. ఈనెల 22న కందుల చందర్శేఖర్ ఇంట్లో లేనప్పుడు 2 తులాల బంగారు నగలు, రూ.15 వేల నగదు చోరి జరగడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు పుష్పలత అనే మహిళను అదుపులోకి తీసుకున్నారు. ఆమె దగ్గరి నుంచి బంగారు ఆభరణాలు, నగదు స్వాధీనం చేసుకుని రిమాండ్ చేశారు.

# వైద్య వృత్తిని ప్రక్షాళణ చేయడమే తెలంగాణ మెడికల్ కౌన్సిల్ లక్ష్యం.

**....తెలంగాణ మెడికల్ కౌన్సిల్ మెంబెర్ డా,, యెగ్గన శ్రీనివాస్**

**ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం వైద్య వృత్తికే సంకటం..**

**..ప్రజారోగ్య పరిరక్షణ వైద్యుల భాద్యత**

**...అర్హత లేని వారు వైద్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు.**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 ప్రజా జ్యోతి**

మంచిర్యాల జిల్లా కేంద్రం లో తెలంగాణ మెడికల్ టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించడం జరిగింది వైద్య వృత్తిని ప్రక్షాళణ, నాణ్యమైన వైద్యం అందరికి అందుబాటులో ఉండేలా చూడడటమే ప్రధాన లక్ష్యమని డా,, శ్రీనివాస్ తెలిపారు.అర్హత లేని వారు అర్హత ఉండి మెడికల్ కౌన్సిల్ లో రిజిస్ట్రేషన్ లేనివారు కూడా వైద్యం చేయడం నేరమే,వైద్య వృత్తి లో పరిదులు దాటి ప్రవర్తించిన కాసుల కోసం కక్కుర్తి పడి అడ్డధారిలో ధనార్జనే లక్ష్యంగా వ్యవహిరించే ఆసుపత్రుల పైన మెడికల్ కౌన్సిల్ కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు, పల్లె ప్రాంతాల్లో ఆర్.ఎం.పి లు పరిధులు దాటి వైద్యం చేయడం వల్ల ఎంతో మంది ఉన్న రోగం తగ్గకపోగా కొత్త రోగానికి ప్రాణం పోస్తున్నారని తెలిపారు. ఇప్పటి వరకు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ విజిలెన్స్ తనికీలు చేసి 540 మంది నకిలీ వైద్యులని 100 పైగా నాణ్యత లేని ఆసుపత్రులను గుర్తించి వారిపైన కఠిన చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.కాసుల కోసం చీకట్లో అబార్షన్లు చేస్తూ వివహేతర సంబంధాలను ప్రోత్సహిస్తు అవసరం లేని వద్యం చేస్తూ కొందరు వైద్యులు వైద్య వృత్తికే మచ్చ తెస్తున్నారు వారిని గుర్తించి వైద్య వృత్తిని ప్రక్షాళణ చేయడమే ప్రధాన లక్ష్యంగా మెడికల్ కౌన్సిల్ పనిచేస్తుందని అన్నారు, కమిషన్ ఏజెంట్లు గ కొందరు అంబులెన్సు డ్రైవర్ లు ఆర్ఎంపీ లు పేద ప్రజల భయాన్ని సొమ్ము చేసుకుంటున్నారు అలాంటి వారి బెడద లేకుండా తక్కువ ధరకే సరైన వైద్యం అందించేలా విధంగా మెడికల్ కౌన్సిల్ పనిచేస్తుందని అన్నారు,ఎవరైనా ప్రజారోగ్యాలతో వ్యాపారం చేయాలనీ చూస్తే ఎన్ ఎం సి ఆక్ట్ 2019 సెక్షన్ 34 ,54 ప్రకారం సంవత్సరం పాటు జైలు అలాగే అయిదు లక్షల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు.ముఖ్య అథితులుగా హాజరైన వీరయ్య మంచిర్యాల జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ. వైద్య వృత్తి చాలా గొప్పదని వైద్యుడు దేవునితో సమానమని అన్నారు. కొంత మంది అధిక డబ్బుల కోసం అనవసర వైద్యం చేస్తూ వైద్య వృత్తి కి గ్రహణం పట్టిస్తున్నారని అన్నారు నకిలీ వైద్యులు అర్హత లేని ఆసుపత్రుల మీద కఠిన చర్యలు తీసుకుంటున్న తెలంగాణ మెడికల్ కౌనికల్ మెంబెర్స్ ని అభినందించారు.




ప్రజరోగ్య పరిరక్షణ నాణ్యమైన వైద్యం పేద ప్రజలకు అందుబాటులో ఉంచాలని వైద్యులకు సూచించారు . మనోజ్ ఐఏఎస్ బెల్లంపల్లి అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ..వైద్య వృత్తిని వ్యాపారం చేస్తూ ప్రజారోగ్యానికి ముప్పు తెస్తే కఠిన చర్యలు తప్పవని నకిలీ వైద్యులని గుర్తిస్తూ మెడికల్ టాస్క్ ఫోర్స్ పని చేయడం చాలా గర్వకారణం అన్నారు.ఈ కార్యక్రమం లో డా,,యెగ్గన సునీత, ఐఎంఏ ప్రధాన కార్యదర్శి,డా,విశ్వేశ్వర్ రావు,డా,, సంతోష్,డా,, రమణ ,డా,అనిల్ , డా,, కిరణ్,డా,,నరేష్ .తెలంగాణ మెడికల్ టాస్క్ ఫోర్స్ అసోసియేట్ మెంబెర్స్ ఆకుల రవీందర్ అడ్వకేట్ , సల్ల నరేష్ అడ్వకేట్ సురేందర్ మాధంశెట్టి అడ్వకేట్ , చందూరి మహేందర్ ఐ ఆర్ సి ఎస్ ప్రధాన కార్యదర్శి,నంది రవీందర్ (%్యూ్రా%) , కోటమల్లయ్య (అడ్వకేట్) , జగన్ మంచిర్యాల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపి నాయకుడి ఇళ్లు ముట్టడించిన ఇందిరమ్మ లబ్ధిదారులు

## పోలీసుస్టేషన్ లో పిర్యాదు

**వాంకిడి,ఆగస్టు 24(ప్రజాజ్యోతి )**

వాంకిడి మండల కేంద్రానికి చెందిన బీజేపి నాయకుడు ఎలాగతి సూచిత్ అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా ఇందిరమ్మ లబ్ధిదారుల పేర్లు పేపర్ స్టేట్మెంట్ ఇస్తూ వారీ యొక్క పేర్లు రాసి ఇష్టమొచ్చినట్టు ప్రెస్ మిట్లు పెట్టి మహిళలను అని చూడకుండా మీరు డబ్బులు ఇచ్చి ఇండ్లు తెచ్చుకున్నారు అని, ఏమైనా వేరే విధంగా తెచ్చుకున్నారు అని బీజేపి నాయకుడు ఎలాగతి సూచిత్ అంటున్నాడు .ఇందిరమ్మ కమిటీ సభ్యుల కు డబ్బులు ఇచ్చినారు అని అంటున్నాడుదానికి ఈ రోజు మేము అయినటువంటి లబ్ధిదారులు మాట్లాడుతూ మేము ఎవరికి డబ్బులు ఇచ్చినమో నిరూపించు మని ఎలాగతి సుచిత్ ఇంటికి వెళ్ళగా అయినా ఏమి సమాధానం చెప్పకుండా ఇంటి నుండి పరిపోయినారు



మేము లబ్ధిదారులు ఎవరికి ఎటువంటి డబ్బులు ఇవ్వలేదు మాకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో పేదలకు ఇండ్లు ఇస్తే బీజేపి నాయకులకు మిన్నగుణపడతలేదు . మా మాహిళల పేర్లు పేపర్ ఇచ్చుకుంట మ పరువూ తీసినందుకు ఈ రోజు . వాంకిడి పోలీస్ స్టేషన్ లో పరువూ నష్టం కింద కేసు వెయ్యడం జరిగింది.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు అయినా లబ్ధిదారులకు వెంటనే ఇళ్లను కేటాయించాలి

## బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్





**మంచిర్యాల, 24, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు అయినా లబ్ధిదారులకు వెంటనే ఇళ్లను కేటాయించాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను సందర్శించిన అనంతరం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ లో 330 డబుల్ బెడ్ రూమ్ లను ఇళ్లను నిర్మించడం జరిగిందని, లబ్ధిదారుల ఎంపిక విషయంలో మీడియా సమక్షంలో,అధికారులకు సమక్షంలో పేదవారికి లాటరీ పద్ధతి ద్వారా ఇళ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. కానీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వ మారడం వలన పేదవారికి మంజూరు ఇళ్లను వారికి కేటాయించకుండా, కాలయాపన చేస్తూ, మంజూరైన ఇళ్లను లబ్ధిదారులకు కేటాయిస్తే మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు కు పేరు వస్తుందన్న అసూయతో, రాజకీయ కక్షతో దివాకర్ రావ పై చేసిన ఆరోపణలు, తప్పు ఆరోపణలు అని ప్రజలు అనుకుంటారనే అసూయ తో పేద ప్రజలకు కేటాయించిన ఇల్లను పంపిణీ చేయకుండా మంచిర్యాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పేరిట పేదవారి దగ్గర ప్రతి ఇల్లుకు 50 వేల చొప్పున వసూలు చేస్తుందని, ఇందిరమ్మ ఇలాంటి కేవలం కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులకు, కార్యకర్తలకు మాత్రమే కేటాయిస్తు న్నారన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పూర్తిగా కాంగ్రెస్ పార్టీ నాయకల అనుచరు లకే మంజూరు చేశారని, మంచిర్యాల జిల్లా కలెక్టర్ డబుల్ బెడ్ రూమ్ ఇల్లులను లబ్ధిదారులకు పంపిణీ చేయాలని కోరారు. వెంటనే లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంజూరు చేయకపోతే రాబోయే రోజుల్లో లబ్ధిదారుల తో కలిసి మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# క్రికెట్ మ్యాచ్ లో మంచిరియల్ గెలుపు



**బెల్లంపల్లి ఆగస్టు 24(ప్రజాజ్యోతి)**

పట్టణంలోని తిలక్ క్రీడా మైదానంలో మంచిర్యాల బార్ అసోసియేషన్, బెల్లంపల్లి బార్ అసోసియేషన్ మధ్య క్రికెట్ మ్యాచ్ జరిగింది. మొదట బ్యాటింగ్ చేసిన మంచిర్యాల బార్ అసోసియేషన్ జట్టు 15 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 102 పరుగులు చేసింది. తరువాత బెల్లంపల్లి బార్ అసోసియేషన్ జట్టు 7 వికెట్లు కోల్పోయి 100 పరుగులు సాధించింది. చివరగా, మంచిర్యాల బార్ అసోసియేషన్ జట్టు ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్ లో విజయం సాధించింది.

# బీసీ రిజర్వేషన్లు కల్పించాలి'



**బెల్లంపల్లి ఆగస్టు 25 (ప్రజాజ్యోతి)**

తెలంగాణలో బీసీలకు 42% రిజర్వేషన్లు ద్వారా రాజ్యాధికారం అందించేందుకు ప్రయత్నిస్తున్న %జవీ% కు %దీజ% కమ్యూనిటీ ద్వారా కృతజ్ఞతలు తెలుపుతున్నామని పద్మశాలి సంఘం నాయకుడు శ్రీనివాస్ చెప్పారు.బెల్లంపల్లి ఎమ్మెల్యేను కలిసి కృత జ్ఞతలు తెలిపారు .మున్సిపాలిటీ చైర్మన్ బీసీ రిజర్వేషన్ కల్పించి,చైర్మన్ ను ప్రజలే ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నుకునేలా ఎన్నికలు జరిపించాలని కోరారు.

# కోడి స్థావరంలపై పోలీసులు మెరుపు దాడి

**సిర్పూర్ టౌన్: పెంచికల్పేట్ ఆగస్టు 24, ప్రజా జ్యోతి న్యూస్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియో జకవర్గం పెంచికల్ పేట్ మండలంలోని దర్గా పల్లి కొండపల్లి గ్రామ సమీపంలో కోడి పందాలు నిర్వహిస్తు న్నట్లు అందిన పక్క సమాచారం మేరకు ఎస్సై అనిల్ కుమార్ సిబ్బందితో కలిసి వెళ్లి కోడి పందేల శిబి రాలపై మెరుపు దాడి చేసి కోడిపందాలు నిర్వహిస్తు న్న వారిని అదుపులో తీసుకొని కోడిపుంజులతో పాటు నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పెంచికలపేట్ మండల కేంద్రంలోని దర్గాపల్లిలో ఇద్దరు వ్యక్తులను పట్టు కొని వారి వద్ద నుండి 600/ రూపాయల నగదు ఒక కోడిపుంజు,అదేవిధం గా కొండపల్లిలో ఐదుగురు వ్యక్తులను అదుపులో తీసుకొని వారి వద్ద ఉండి 3 కోడి పుంజులు, రూ" 1720 రూపాయల నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.మొత్తం ఏడు గురు వ్యక్తుల దగ్గరి నుండి మొత్తం కలిపి 4 కోడి పుంజులు,రూ" 2,320 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నామని ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.ఈ.కార్యక్రమం లో ఎస్సై అనిల్ కుమార్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వామ్మో కోతులు.. . .బెంబేలెత్తుతున్న వాకరులు

**మందమర్రి టౌన్ ఆగస్టు 24 (ప్రజా జ్యోతి):**



మందమర్రి పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానంలో ప్రతిరోజు ఉదయం సాయంత్రం వందలాదిమంది స్థానికులు వాకింగ్ కు వస్తుంటారు. ఆదివారం సాయంత్రం ఉల్లాసంగా వాకింగ్ చేస్తున్న వాకరులు వామ్మో కోతులు అంటూ పరుగులు తీస్తున్నారు. సింగరేణి మైదానంలో కోతులు బారులు తీరడంతో వాకింగ్ చేస్తున్న వాకరులు బెంబేలెత్తిపోయారు భయంతో పరుగులు తీస్తున్నారు సాయంత్రం పూట సరదాగా వాకింగ్ చేద్దాము అనుకున్నా వారు కోతుల భయంతో వెనుతిరిగి పోయారు. పదుల సంఖ్యలో కోతులు పాఠశాల మైదానంలో కోతులు తమ కోతి శాష్టలతో భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని కొందరు వాకర్లు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల మైదానంలో తిరుగుతున్న కోతులను అడవిలోకి పంపించేలా చర్యలు తీసుకోవాలని వాకింగ్ చేస్తున్న వాకర్లు అధికారులను కోరారు.





# బీజేపీ ఆధ్వర్యంలో మహాజన్ సంపర్క్ అభియాన్

**రామకృష్ణాపూర్, ఆగస్టు 24(ప్రజాజ్యోతి):**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అమ్మ గార్డెన్ 9వ వార్డు బూత్ ఒకటి లో బీజేపీ మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటికి తిరుగుతూ మోదీ సంక్షేమ పథకాలను వివరిస్తూ 9240015366 నంబర్ కి మిస్డ్ కాల్ ఇస్తూ రానున్న లోకల్ బాడీ ఎలక్షన్స్ లో నరేంద్ర మోడీకి మద్దతు తెలిపాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బంగారి వేణు గోపాల్, పట్టణ వైస్ ప్రెసిడెంట్ గద్దం రాజేశ్వర్, బత్తుల రవీందర్, అధ్యక్షుడు ఠాకూర్ ధన్ సింగ్, ప్రధాన కార్యదర్శి కలదర్ రెడ్డీ, వేముల అశోక్, కట్ట ఈశ్వరచారి, సంతోష్ రామ్, ఒరగంటి సాయి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# మతాల మధ్య విద్వేషం రెచ్చ గొట్టేలా సోషల్ మీడియా పో స్టులు పెట్టిన వారిపై కఠిన చ ర్యలు

ఎలాంటి ఫిర్యాదులకైనా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్ర దించాలి

నేరుగా గొడవలకు దారి తీసే లా గ్రూపులు కట్టడం, గుమ్మి గూడడం చట్టరీత్యా నేరం

విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టు లు పెట్టిన, ఫార్వర్డ్ చేసిన వారి పై కేసులు,

ప్రోత్సహించిన వాట్సాప్ గ్రూ పు యజమానులపై తగిన చ ర్యలు

ప్రజలు సంయమనం పాటిం చాలి

సోషల్ మీడియాపై జిల్లా పోలీ సుల నిఘా

సోషల్ మీడియాలో వచ్చే వ దంతులను నమ్మవద్దు

ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవ న్ రెడ్డి

ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 24, (ప్రజా జ్యోతి)

ఆదిలాబాద్ గ్రామీణ మండలం అంకోలి గ్రామం లో ఇరు వర్గా ల వారికి ఎలాంటి సమస్యలు న్నా జిల్లా పోలీసు యంత్రాంగా న్ని సంప్రదించాలని ఆదిలాబా ద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలి పారు. వాట్సప్ గ్రూపుల లో గొ డవలకు దారి తీసేలా అంద రూ జమ కావాలని పోస్టులు పెట్టడం, ఒక ప్రదేశం లో గుమ్మి గూడడం, గ్రూపులు కట్టడం, ఇ లాంటి పోస్టులు వాట్సాప్ లో స్టేటస్ లుగా పెట్టుకోవడం చేస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. సోషల్ మీడి యాలో వాట్సాప్ స్టేటస్ లుగా పోస్టులు పెడుతూ వర్గాల మ ధ్య రెచ్చగొట్టే వాతావరణాన్ని సృష్టించిన వారిపై జిల్లా పోలీ సు యంత్రాంగం నిఘా ఏర్పా టు చేసిందని, గొడవలకు దారి



తీసేలా ఉన్న పోస్టులను ప్రో త్సహించే వాట్సప్ గ్రూపు అ డ్మిన్ లపై తగు చర్యలు తప్ప వని హెచ్చరించారు. ప్రజలు సంయమనం పాటించాలని ఎ లాంటి విద్వేషాలను రెచ్చ గొ ట్టే వదంతులను నమ్మవద్దని తెలిపారు. ఎలాంటి సందేహా లు ఉన్నా జిల్లా పోలీసు యం త్రాంగాన్ని డయల్ - 100 ద్వా రా సమాచారం తెలుసుకోవాల ని సూచించారు.

# ఘనంగా పొలాల అమావాస్య





కాసిపేట 24 (ప్రజా జ్యోతి)

అన్నదాతకు సాగులో తోడుండే మూగజీవాలను కొలిచే పొలాల అమావాస్యను ఆదివారం కాసిపేట మండలంలో ఘనంగా జరుపుకున్నారు. పూల దండలు, గజ్జెలు, కొత్త కన్నాలతో బసవ న్నలకు ముస్తాబు చేసి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలను సమర్పించారు. ఎడ్లతో దేవాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయించి మొక్కులు చెల్లించారు. . పల్లెలు పాడిపంటలతో సుభిక్షంగా ఉండేలా చూడాలని దైవాన్ని వేడుకున్నామని తెలిపారు. వ్యవసాయేతర కుటుంబాల వారు మట్టితో చేసిన ఎడ్ల ప్రతిమలను ఇళ్లల్లో ప్రతిష్ఠించి పూజలు చేశారు. పండగను ఐదు రోజులపాటు ఘనంగా జరుపుకుంటామని నేతకాని కులస్తులు తెలిపారు. పొలాల అమావాస్య నేతకాని మహార్ కులాస్తుల పెద్ద పండుగ అని ఐదు రోజుల పండుగలో భాగంగా రెండవ రోజు కోలాటం తో పండుగ వేడుకలు జరుపుకోవడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో నేతకాని మహార్ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు దుర్గం గోపాల్ దాగం మల్లేష్ రాష్ట్ర అధికార ప్రతినిధి బిజ్జు రాయలింగు దుర్గం శ్రీనివాస్ దుగుట తిరుపతి ముడిమడుగుల రాజయ్య దుర్గం భూమయ్య దుర్గం సంజీవ్ గోదారుల రాయలింగు గోదారుల శంకర్ బోర్లకుంట బాపు దాగం రాజలింగు గోదారుల విట్టల్, వెంకటేశ్వర్లు కుల బాంధవులు మహిళలు పాల్గొన్నారు.

# కె ఆర్ కె కాలనీలో కమ్యూనిటీ కాంటాక్ట్ (కార్డెన్ అండ్ సర్చ్)

70 ద్విచక్ర వాహనాలు, 15 ఆటోలు,1 కారు స్వాధీనం

29 క్వాటర్ లిక్కర్ బాటిల్స్

మూడు గంజాయి చిన్న మొ క్కలు, 10 గ్రాముల ఎండు గం జాయి లభ్యం, నిందితులపై కేసు

ప్రజల సంరక్షణ, భద్రతకై క మ్యూనిటీ కాంటాక్ట్ (కార్డెన్ అండ్ సెర్చ్) ల నిర్వహణ

సిసి కెమెరాల ప్రాధాన్యత పై వివరణ

200 మంది సిబ్బందితో ఉద యం 5 గంటల నుండి తనిఖీ లు

పాల్గొన్న 40 మంది మహిళ పోలీసు అధికారులు సిబ్బంది

నార్కోటిక్ డాగ్ రొమ తనిఖీ తో గంజాయి లభ్యం

ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని సూచన

ఎలాంటి ఆసాంఘిక కార్యకలా పాల నిర్వహణ చట్టరీత్యా నే రం

ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి

ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 24, (ప్రజా జ్యోతి)

ప్రజల రక్షణ, సంరక్షణ సక్రమం గా నిర్వహించడానికి కమ్యూని టీ కాంటాక్ట్ (కార్డెన్ అండ్ సె ర్చ్) లను నిర్వహించడం జరు గుతుందని ఆదిలాబాద్ డి ఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపా రు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ రోజు స్థానిక కేఆర్ కే కాలనీ లో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీ వన్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 200 మంది పోలీసులతో ఉద యం 5 గంటల నుండి కార్డెన్ అండ్ సెర్చ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సరైన ధ్రువ పత్రాలు లేనటువంటి 70 ద్వి చక్ర వాహనాలు, 16 ఆటోలు, ఒక కారు తాత్కాలికంగా స్వా ధీనం చేసుకున్నారు.నార్కోటిక్ డాగ్ రోమా సహాయంతో గం జాయి కై తనిఖీ చేయగా ఒక ఇంట్లో మూడు



గంజాయి మొ క్కలు (ఒక ఫిట్ ఎత్తు), 10 గ్రా ముల ఎండు గంజాయి లభిం చిందని తెలిపారు. తనిఖీలలో షాపు లో 29 క్వార్టర్ లిక్కర్ బాటిల్స్ లభ్యమైనట్టు తెలిపా రు. ప్రజలతో కమ్యూనిటీ కాం టాక్ట్ ప్రోగ్రాం లో పాల్గొని ఆది లాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రె డ్డి మాట్లాడుతూ రానున్న గణ పతి నవరాత్రి ఉత్సవాలు ప్ర శాంత వాతావరణంలో నిర్వ హించాలని, ప్రతి ఒక్కరు సహ కరించాలని, ఎలాంటి అసాం ఘిక కార్యకలాపాలను నిర్వ హించకూడదని తెలిపారు. ముఖ్యంగా సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యతను తెలియజేస్తూ వాటి ఏర్పాటకు కృషి చేయా లని తెలిపారు. ట్రాఫిక్ నియ మనిబంధనలు పాటిస్తూ వా హనాలను నడపాలని సూచిం చారు. కాలనీలలో కొత్తవారికి అద్దె ఇచ్చే సమయంలో సరైన ఎంక్వయిరీ చేసుకుని ఇవ్వాల ని సూచించారు. నేరాలు చే స్తూ, తప్పులు చేస్తూ కాలనీల లో నేరస్తులు ఉంటారని, ప్రజ లు గమనించాలని సూచించా రు. రాత్రి సమయాలలో అనవ సరంగా తిరగరాదని, ఈ వి టీ జింగ్ మరియు మహిళలను వేధించడం లాంటివి నిర్వహిం చకూడదని, గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండా లని సూచించారు. ఈ కార్యక్ర మంలో మావల సీఐ కర్ర స్వా మి, పట్టణ సీఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, కె ఫణి దర్, ప్రేమ్ కుమార్, రిజర్వ్ ఇ న్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, ఎన్ చంద్రశేఖర్, ఎస్ఐలు, ఏసైలు హెడ్ కానిస్టేబుల్ లు, సిబ్బంది రిజర్వ్ సిబ్బంది, ట్రా ఫిక్ సిబ్బంది తదితరులు పా ల్గొన్నారు.



# అఖండ జ్యోతి కార్యక్రమం లో పాల్గొన్న మాజీ ఎంపీ సోయం





**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 24, (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ జిల్లా తలమడు గు మండలం లోని కజ్జర్ల గ్రా మంలో నిర్వహిస్తున్న అఖండ జ్యోతి కార్యక్రమనికి మాజీ ఎం పీ, రాజ్ గోండ్ సేవ సమితి రా ష్ట్ర అధ్యక్షులు సోయం బాపూ రావు పూజ కార్యక్రమంలో పా ల్గొన్నారు. ముందుగా గ్రామాని కి చేరుకున్న నాయకులకు డ ప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పూజ కా ర్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉమేష్ లా ఊరికి ఒక్కడు ఉంటే చాలు

**-సమస్యలు ఉండవు అంతా సంతోషమే**


**-ప్రజల కష్టమే తన కష్టం భావించే సామాజిక కార్యకర్త ఉమేష్**

**బోథ్, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి)**

బోథ్ మండల కేంద్రంలోని 12వ వార్డులో పొదలు పెరిగి ప్రజలకు ఇబ్బంది గా మారి అడవి పందులు సంచరిస్తున్నాయి. దీంతో కాలనీవాసులకు ప్రధాన సమస్యగా మారాయి. పొదల సమస్యను కాలనీవాసులు ఆదివారం సామాజిక సేవకుడు ఉమేష్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఉమేష్ ఒక్క క్షణం ఆలస్యం చేయకుండా జెసిబి తీసుకువచ్చి తన టీమ్‌తో పొదలను పూర్తిగా తొలగించి సమస్యను పరిష్కరించారు. ఈ క్రమంలో కాలనీవాసులు మాట్లాడుతూ ఉమేష్ లాంటి వ్యక్తి ప్రజల పక్కన ఉంటే, సమస్యలు సమస్యలుగా మిగలవు పేర్కొన్నారు. అలాగే ప్రజల కష్టమే తన కష్టంగా ప్రజల సంతోషమే తన సంతోషంగా భావించే వ్యక్తి దొరకడం అరుదు అని కొనియాడారు. నిత్యం ప్రజల కోసం పనిచేసే ఇటువంటి నాయకుడే సమాజానికి అవసరమని తెలిపారు. ఇంతగా ప్రజల కోసం కష్టపడుతున్న సామాజిక కార్యకర్త ఎవరైనా ఉన్నారంటే అది ఉమేష్ అని తెలియజేశారు. ముఖ్యంగా ఎల్లవేళలా మీ తోడుగా ఉంటామని కాలనీవాసులు తెలిపారు.



# దేవాపూర్ లో కాంగ్రెస్ ధూం ధాం







**స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన దేవా పూర్ వాసులు**

**చేరికలతో పండగా వాతావర ణం సృష్టించిన దేవాపూర్ యు వకులు**

**బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్**



**పెద్దలతో దేవాపూర్ గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేసుకుం దాం - దేవాపూర్ యువకులు**

**దేవాపూర్ లో బస్ స్టాండ్, లైబ్ర రీ నిర్మాణానికి కృషి చేస్తా**

**నియోజక వర్గం ఇంచార్జీ ఆడే గజేందర్**

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 24, (ప్రజా జ్యోతి)**

తలమడుగు మండలంలోని దేవాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దూం దాం చేశారు. పలువురు బిజెపి నా యకులు, కుల పెద్దలు, యువ కులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి బోథ్ నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్, మాజీ ఎంపీ సోయం బాపురావు, ఆదిలా బాద్ జిల్లా డిసిసిబి చైర్మన్ అ డ్డి భోజరెడ్డి, తలమడుగు మా జీ జడ్పీటీసీ సభ్యుడు గోక గ ణేష్ రెడ్డి లు పార్టీ లోకి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని, గత ప్రభుత్వాలు మాటలకే పరిమితమైందని, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుండి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్ర జల మధ్యలో ఉంటూ వివిధ పథకాలు అమలు చేస్తూ, నిరు పేదలకు అండగా నిలుస్తున్న తీరు చూసి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గ జేందర్ నియోజకవర్గంలో చే స్తున్న అభివృద్ధి చూసి వారి నాయకత్వంలో దేవాపూర్ గ్రా మాన్ని మరింతగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పా ర్టీ ఇంచార్జి ఆడే గజేందర్ మా ట్లాడుతూ ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డిచేస్తున్న అభివృద్ధి, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప థకాలు చూసి ఆదివారం యు వకులు పార్టీ లో చేరడం జరి గిందని, దేవాపూర్ గ్రామ యు వకులను మెచ్చుకోవాలని, గ్రా మాన్ని అభివృద్ధి చేసుకుందాం అని ముందుకు వచ్చిన యువ కులకు ఈ రోజు కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారికి స్వాగతం ప లుకుతున్నామని అన్నారు. 49 ఇందిరమ్మ ఇళ్లు దేవాపూర్ గ్రా మానికి ఇచ్చిన ఘనత ప్రజా ప్రభుత్వందని, త్వరలోనే దే వాపూర్ గ్రామానికి బస్ స్టాండ్ నిర్మాణానికి, లైబ్రరీ నిర్మాణాని కి కృషి చేస్తానని ఆడే గజేందర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరి న వారిలో అరవింద్, బుచ్చి బాబు, రాజు, అనిల్ , నాని, వినోద్, సందీప్, ప్రణీత్,సాయి పవన్, శంకర్, కల్యాణ్, వెంక టేష్, ఈశ్వర్, యాదవ సం ఘం నాయకులు శ్రీరామ్, సం తోష్,అజయ్, ముదిరాజ్ సం ఘం నాయకులు లచ్చన్న, దా రవేన గంగాధర్, మైనారిటీ మే కులు ఆసిఫ్, రహీం దాదాపు 80 మంది చేరారు. ఈ కార్యక్ర మంలో తలమడుగు మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి, బొ ల్లారం బాబన్నా, ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ వి భాగం అధ్యక్షులు సేద్మకి ఆనం ద్ రావు, మాజీ



ఎంపీటీసీ వెంక న్న యాదవ్, మాజీ సర్పంచ్ తి రుపతయ్య, భూమయ్య, సిల ర్, ప్రతాప్, రూపేష్ రెడ్డి, ప్రవీ ణ్ రెడ్డి, రమేష్, యండి సద్దాం, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పో తరెడ్డి తదితరులు పాల్గొన్నా రు.

